నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

శుక్రవారం 20 అక్టోబర్ 2023
FRIDAY, OCTOBER 20, 2023 | NALGONDA | పేజీలు : 12 PAGES



సామాన్యుల బాధలు గుర్తెరిగిన ముఖ్యమంత్రి కేసీఆర్ మరో మానవీయ పథకానికి రూపకల్పన చేశారు. కేంద్రంలోని మోదీ సర్కార్ పేదల ఇండ్లల్లో క్రమంగా గ్యాస్ పొయ్యిలను ఆర్పే ప్రయత్నాలు చేస్తుంటే సీఎం కేసీఆర్ విరుగుడు ఆలోచన చేస్తున్నారు. మూడోసారి అధికారంలోకి వస్తే వంట గ్యాస్ సిలిండర్ ధరను భారీగా తగ్గిస్తామని ప్రకటించారు. కేంద్రం పెంచే ధరలతో సంబంధం లేకుండా రూ.400కే సిలిండర్ అందజేస్తామని వెల్లడించారు. ఈ మేరకు బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపర్చారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 11.13 లక్షల వంట గ్యాస్ సిలిండర్లు ఉండగా ప్రతి నెలా 3.65లక్షల సిలిండర్లు రీఫిల్ అవుతున్నట్లు అంచనా. వారందరికీ ఒక్కో సిలిండర్‌పై ప్రస్తుతం ఉన్న రేట్ల ప్రకారం రూ.600భారం తగ్గనున్నది. పేదలు, ముఖ్యంగా మహిళలు కేసీఆర్ ప్రకటనపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పథకాలు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తోనే సాధ్యమంటూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

– నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ)

వివరాలు 4లో..

# ₹400కే సిలిండర్

## మ్యానిఫెస్టోలో ప్రకటించిన బీఆర్ఎస్




**సామాన్యుల కష్టాలు గుర్తెరిగిన సీఎం కేసీఆర్**

**అధికారంలోకి రాగానే అమలుకు శ్రీకారం**

**ఒక్కో గ్యాస్ సిలిండర్‌పై రూ.600పైనే భారం భరించనున్న ప్రభుత్వం**

**ఉమ్మడి జిల్లాలో 11.13 లక్షల కనెక్షన్లు**

**నెలకు వినియోగదారులపై తగ్గనున్న భారం రూ.22 కోట్లు**

# మెజారిటీనే లక్ష్యంగా దూసుకెళ్లాలి

## ఎమ్మెల్యే భాస్కర్‌రావుకు సీఎం కేసీఆర్ ఆశీస్సులు



బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చేతుల మీదుగా బీఫామ్ అందుకుంటున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

అసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయమే లక్ష్యంగా ప్రచారాన్ని ముమ్మరం చేయాలని సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ మిర్యాలగూడ అభ్యర్థి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుకు సూచించారు. గురువారం ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్ ఆయనకు బీఫామ్ అందించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను, మ్యానిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలిపారు. ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ సాధించి మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు.

– మిర్యాలగూడ, అక్టోబర్ 19



IIIలో..

బీజేపీ నాయకుడు నీల రవికుమార్‌కు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి కేటీఆర్, చిత్రంలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్, బీల్యానాయక్

# దేవరకొండలో బీజేపీకి షాక్

**పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లోకి వలసలు**

**మంత్రి కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకొన్న నీల రవికుమార్, వందలాది కార్యకర్తలు**

దేవరకొండకు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు గురువారం పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. హైదరాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సమక్షంలో బీజేపీ సీనియర్ నాయకుడు నీల రవికుమార్‌తోపాటు 300 మంది గులాబీ కండువా కప్పుకొన్నారు. బీజేపీతో ప్రజలకు న్యాయం జరుగడం లేదని, బీఆర్ఎస్ పాలనలోనే అన్ని వర్గాలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఈ సందర్భంగా నీల రవికుమార్ తెలిపారు. చేరికల కార్యక్రమంలో ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌తోపాటు నాయకులు కేతావత్ బీల్యానాయక్, పీఏసీఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, బొడ్డు గోపాల్, బొడ్డుపల్లి కృష్ణ, పొట్ట మధు తదితరులున్నారు.

– దేవరకొండ, అక్టోబర్ 19

# పగటి వేషగాళ్ల మాటలు నమ్మొద్దు

## అభివృద్ధిని అడ్డుకునేందుకు కాంగ్రెస్, బీజేపీ అడ్డదారులు



కట్టంగూర్ : బీఆర్ఎస్ ప్రచారంలో పెద్ద ఎత్తున పాల్గొన్న పార్టీ శ్రేణులు, ప్రజలు



కట్టంగూర్‌లో రోడ్ షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, పక్కన ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్

**తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడిన దుర్మార్గుడు రేవంత్‌రెడ్డి**

**బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో కాంగ్రెస్ నాయకుల గుండెల్లో గుబులు**

**ఎన్నికల ప్రచారంలో ఎంపీ బడుగుల, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

**భారీ ర్యాలీతో గులాబీమయమైన కట్టంగూర్**

IVలో..